అక్రమంగా చెట్ల నరికివేత.. పలువురిపై కేసు నమోదు

పాపన్నపేట, అక్టోబరు 14, ప్రభాతవార్త: అక్రమంగా ప్రకృతి ప్రసాదించిన చెట్లను నరికేసి, అటవీశాఖ అధికారులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని నామపూర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని నామాపూర్ అటవీ ప్రాంతంలో అక్రమంగా చెట్లను నరికేయడంతో పాటు అందుకు అడ్డుకోబోయిన అటవీ శాఖ అధికారిపై దురుసుగా వ్యవహరించిన గ్రామానికి చెందిన బాగేష్, సాయిలు, మల్లేశ్, గంగయ్య, యాదయ్య, కిష్టయ్య, నారాయణ, గడుగు శివయ్యలతో మరికొందరు కలిసి అన్నారం బీట్ అటవీ పరిధిలోని నామాపూర్ అటవీ ప్రాంతంలో గురువారం సాయంత్రం అక్రమంగా చెట్టను నరికేస్తున్నారు. విషయం తెలుసుకున్న అటవీ బీట్ అధికారి అర్జున్ చారి సంఘటనా స్థలానికి చేరుకుని చుట్లు నరకొద్దని వారిని వారించగా సదరు వ్యక్తులు అదికారిపై దురుసుగా వ్యవహరించారు. బీట్ అధికారి అర్జున్ ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

పాముకాటుతో వ్యక్తి మృతి

ములుగు, అక్టోబర్ 14 (ప్రభాతవార్త): పొట్టకూటి కోసం మేకలు కాచుకుంటూ జీవనం కొనసాగిస్తున్న బోదాసు కనకరాజు కుటుంబంలో మృత్యువు తీరని శోకాన్ని మిగిల్చింది. ములుగు మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో శుక్రవారం రోజులాగే మేకలు కాయడానికి వెళ్ళిన బోదాసు కనకరాజు(32) మేకల ఆహారం కోసం కొమ్మలు కొడుతుండగా పాము కాటు వేయడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయాడు. అతనిని గమనించిన స్థానికులు వెంటనే వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. బోదాసు కనకరాజుకు భార్య లావణ్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని జెడ్‌పి టిసి జయమ్మఅర్జున్‌గౌడ్ పరామర్శించి మనోధైర్యాన్ని కలిగిస్తూ ప్రభుత్వం తరపున వారి కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.

హత్య వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి భీంరెడ్డి

యువకుడి హత్య.. దొరకని మృతదేహం

-పోలీసుల అదుపులో నల్గురు- పరారీలో మరో నిందితురాలు

-పటాన్‌చెరువు డిఎస్‌పి భీంరెడ్డి

పటాన్‌చెరువు, అక్టోబరు 14, ప్రభాతవార్త: కిడ్నాప్‌కు గురైన యువకుడిని హత్య చేసిన కేసును పోలీసులు చేదించారు. పటాన్‌చెరువు డిఎస్‌పి భీంరెడ్డి శుక్రవారం పటాన్‌చెరువు పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. డిఎస్‌పి కథనం ప్రకారం... పటాన్‌చెరువు బిడిఎల్ భానూర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ నెల7వ తేదీన యువకుడు శివకుమార్ (18) కిడ్నాప్‌కు గురయిన విషయం పాఠకులకు విధితమే. మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన భానూర్ పోలీసులు యువకుడికి వచ్చిన ఫోన్ కాల్‌డేటా, సిసి కెమెరా పుటేజ్‌ల ఆధారంగా కేసును చేధించినట్లు డిఎస్‌పి వివరించారు. 7వ తేదీన అదృశ్యమైన మార్క శివకుమార్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు 9వ తారీఖున మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. మృతుడు శివకుమార్ కుటుంబం నాగర్‌కర్నూర్ నుంచి బతుకుదెరువు కోసం పటాన్‌చెరువుకు వచ్చి జీవనం సాగిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన యువతితో (కులం వేరు) శివకుమార్ ప్రేమాయణం కొనసాగిస్తున్నాడు. ప్రేమ విష యం అమ్మాయి ఇంట్లో వారికి తెలిసిపోవడంతో వద్దని అమ్మాయిని వారించినా వినకపోవడంతో అబ్బాయిని ఎలాగైనా చంపేయాలని పథకం రచించి అమ్మాయితో ఈ నెల 7న శివకుమార్‌కు ఫోన్ చేయించి అమీర్‌పేట్‌కు రావాలని అందుకు రవాణా ఖర్చుల కోసం అమ్మాయిని వివాహం చేసుకోబోయే వ్యక్తి పట్టెల బాలకృష్ణ ఫోన్ ద్వార 2వందల రూపాయలను సైతం పేటియం చేయించారు. ప్రియురాలు పిలిచింది కదాని అమీర్‌పేటకు వెళ్లిన శివకుమార్‌ను మార్క ఆనంద్ (ప్రియురాలి బాబాయి), మార్క బాలపీరు (ప్రియురాలి తండ్రి), కిష్టమ్మ (ప్రియురాలి తల్లి), పట్టెల బాలకృష్ణ (ప్రియురాలిని పెళ్లి చేసుకోబోయే వ్యక్తి), లీల (ప్రియురాలి పిన్ని)లు కలసి కిడ్నాప్ చేసి హైద్రాబాద్‌లోని లోయర్ టాంక్ బండ్ వద్ద గల గోశాల పక్కన గల స్మశాన వాటికలో గొంతునులిపి హత్య చేసి మూసి నది కాలువలో శవాన్ని పారేశారన్నారు. హత్యకు పాల్పడిన 5 మందిలో నల్గురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు, మరో నిందితురాలు లీల పరారీలోఉన్నట్లు వెల్లడించారు. మృతదేహం కోసం జిహెచ్ఎంసి, ఎన్‌డిఆర్ఎఫ్ బృంధాలతో గాలిస్తున్నట్లు డిఎస్‌పి భీంరెడ్డి వివరించారు.

ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి



ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి గీతారెడ్డి

సంగారెడ్డి, అక్టోబరు 14, ప్రభాతవార్త: మండలంలోని శేఖాపూర్‌లో కొనసాగుతున్న హనఉత్ షేక్ షాబుద్దీన్ దర్గా ఉర్సు ఉత్సవాలుఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం రాత్రి మాజీ మంత్రి, టిసిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జెట్టి గీతారెడ్డి ఉర్సులో పాల్గొని దర్గాకు పూలు, దట్టీని కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గీతారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని ప్రార్థనలు చేసినట్లు వివరించారు. ఈ మాసంలో తెలంగాణలో జరిగే రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రలో నియోజకవర్గ ప్రజలు అధికం సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దర్గా కమిటి అధ్యక్షులు ఇమామ్ పటేల్, ఉత్సవ కమిటి అధ్యక్షులు చన్మోద్దీన్, పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖండెం నర్సింలు, పి నరసింహారెడ్డి, మొగుడంపల్లి ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి, ఝరాసంగం జడ్పీటిసి సభ్యులు వినీల నరేష్, మాజీ వైస్ చైర్మన్ ఎండి ఖాజా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్షద్ అలీ, నాయకులు ఎండి జాఫర్, అక్బర్‌హుస్సేన్, జమిలుద్దీన్, రాజప్ప, శేఖాపూర్ ఎంపిటిసి సభ్యులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద భూములపై సర్వే ఎప్పుడు?

పట్టాలు అందక రైతుల ఆవేదన

చిన్నశంకరంపేట,అక్టోబర్ 14, ప్రభాతవార్త: వివాదంలో ఉన్న ఆటవీ శాఖ, రెవెన్యూ శాఖ భూములపై అధికారులు సర్వే చేపట్టినప్పటికి పట్టాలు అందించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నశంకరంపేట మండలం టి.మాందాపూర్, గజగట్లపల్లి, ఎస్.కొండాపూర్ గ్రామాలలో అటవీ శివారును ఆనుకోని 2వెల ఎకరాలకు పైగానే భూములు ఉన్నాయి. శుక్రవారం ఎస్.కొండాపూర్ గ్రామంలో 27 మంది రైతుల 556 ఎకరాల భూమిని శుక్రవారం అటవీ శాఖ అధికారులు సర్వే చేయడానికి వెళ్లగా గ్రామస్తులు అడ్డుకున్నారు. తమ భూములను పార్ బిలో పెట్టడం జరిగిందని, వీటిని పరిష్కరించి రైతులకు పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ఎఫ్ఆర్‌సి కమిటి, గ్రామ రైతులు తిర్మాణం చేసి సెక్షన్ ఆఫిసర్ సయ్యద్ అజామ్ హుస్సెన్‌కు వినతి పత్రం అందించారు. ఆ భూములలో దాదాపు 60 సంవత్సరాలకు పైగా రైతులు పంటలను పండిస్తున్నారు. గతంలో ఈ పంట పొలాలకు పట్టా పాస్ పుస్తకాలు ఉన్నాయని,బ్యాంకు ద్వారా రుణాలు కూడ పోందామని, ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ధరణి పోర్టల్ వచ్చిన తరువాత అటవీ శివారు ప్రాంతాలలోని భూములకు ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు నిలిపివెసింది. ప్రభుత్వం అందించే రైతు బంధు అందక నానా పాట్లు పడుతున్నామని, బ్యాంకు వారు కూడ రుణాలను మంజూరు చేయడం లేదని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు తమకు పట్టాలను అందించి న్యాయం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అటవీ శాఖ అధికారికి వినతి పత్రం అందిస్తున్న రైతులు

డబ్బులు వసూలు చేస్తున్న సర్పంచ్

-ఎర్రవల్లి భూనిర్వాసితుల ఆరోపణ
-గ్రామంలో నిరసన వ్యక్తం చేసిన బాధితులు

గోడు వెల్లబోసుకుంటున్న ఎర్రవల్లి భూనిర్వాసితులు

గజ్వేల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త): నేను గ్రామ సర్పంచ్‌ను.. నాకు అధికారుల అండ ఉంది... ప్యాకేజీ ఎవరికైనా ఇప్పించగల అధికారం నాకు ఉంది... డబ్బులు ఇస్తేనే ప్యాకేజీ ఇప్పిస్తానని సాక్షా త్తు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని ఎర్రవల్లి సర్పంచ్ అకారం బాలమణి అన్న మాటలు ఇవి. మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు ప్యాకేజీ ఇప్పి స్తానని, అధికారుల అండ ఉందని బాధితులను నమ్మిస్తూ లక్షల రూపాయలను వసూలు చేస్తున్నట్లు శుక్రవారం గజ్వేల్ మండల పరిధిలో ఉన్న ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన ఎర్రవల్లి గ్రామస్తులు వాపోయారు. ఎర్రవల్లి గ్రామంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి గోడును వెల్లబోసుకున్నారు. ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ప్యాకేజీ వర్తింపజేయాలని ఆదేశాలు జారీ చేయగా పరిహారం అందరికి అందలేదు. దీనిని ఆసరాగా చేసుకున్న గ్రామ సర్పంచ్ ఆకారం బాలమణి ప్రభుత్వం అందించే ప్యాకేజీ త్వరగా రావాలంటే ఖర్చుల కోసం ఒక్కొక్కరి వద్ద 50వేల నుండి లక్ష వరకు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధుల కారణంగా అధికారులను తప్పుపడుతున్నామని, ఇలాంటి సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎర్రవల్లి భూనిర్వాసితులు అల్లం స్వప్న, వినయ్‌కుమార్, మల్లే శం, అల్లం సీతామహాలక్ష్మి, అల్లంవిజయ్, బాల్‌రాజు, కిషన్, శశిధర్‌రెడ్డి, ఎడ్లనర్సింలు, చంద నర్సింలు, బాణాల సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, నర్సింలు,పాశం రాజిరెడ్డి, పేర్ల కిషన్ తదితరులు ఉన్నారు.

ఎర్రవల్లి సర్పంచ్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు ప్యాకేజీ పరిహారం అందని వారిని మభ్యపెట్టి పరిహారం పేరిట డబ్బులు వసూలు చేస్తున్న గ్రామ సర్పంచ్ ఆకారం బాలమణిపై చర్యలు తీసుకోవాలని ఎర్రవల్లి గ్రామస్తులు కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌కు ఫిర్యాదుచేశారు. మల్లన్న సాగర్ భూబాధితులకు 18 ఏళ్ళు పైబడిన వారికి పరిహారం అందకపోవడంతో సర్పంచ్ బాలమణి నేను దగ్గరుండి ఇప్పిస్తానని, నాకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల నుండి డబ్బులు తీసుకుంటున్న వీడియో సోషల్ మీడి యాలో వైరల్ కావడంతో సర్పంచ్ వ్యవహారం బయటపడింది.

నేను ఎవరి వద్ద డబ్బులు తీసుకోలేదు

-గ్రామ సర్పంచ్ ఆకారం బాలమణి

మల్లన్నసాగర్ భూనిర్వాసితులు ఎవరి వద్ద డబ్బులు తీసుకోలేదని, నాపై లేనిపోని ఆరోపణలు చేస్తూ నన్ను ఇబ్బందులకు గురిచేస్తు న్నారని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఎర్రవల్లి సర్పంచ్ ఆకారం బాలమణి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తనపై లేనిపోనివి సృష్టించి సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నారని, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ బాధితుల కోసం ఎంతో కష్టపడి గ్రామాభివృద్ధికి ముందున్నానన్నారు. గతంలో నాపై పోటీచేసి ఓడిపోయిన వారు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. అధికారులకు నా వంతు వివరణ ఇస్తానని, ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసు కెళ్తానన్నారు.

రేపే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

- పరీక్ష నిర్వహణ కోసం పటిష్టమైన ఏర్పాట్లు
- హాజరు కానున్న 7786 మంది అభ్యర్థులు

సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఈనెల 16న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ రాత పరీక్ష కోసం జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో రెవెన్యూ, పోలీసు అధికారులు పకడ్బంధీగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో 20 పరీక్షా కేంద్రాలలో 7,786 మంది అభ్యర్థులు పరీక్ష రాసేలా పటిష్టమైన చర్యలు చేపట్టారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్, ఇంటర్ నెట్ సెంటర్స్ మూసి వేయాలని పోలీసు అధికారులు ఇప్పటికే అదేశాలు జారీ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పరీక్ష రాయడానికి వచ్చే అభ్యర్థుల కోసం అర్టీసి అధికారులు ప్రత్యేక బస్సులు నడపడానికి తగు చర్యలు తీసుకుంటున్నారు. పరీక్ష ఉదయం 10.30 ను ంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నారు. నిమిషం అల స్యం నిబంధన అమల్లో ఉన్నందున అభ్యర్థులు రెండు గంటలు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఒక్క నిమిషం అల స్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించే ప్రసక్తి లేదని అధికారులు కరఖండిగా హెచ్చరిస్తున్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాగులు, షూ, రైటింగ్ ప్యాడ్, వాచ్‌లు అనుమతి లేదు. హాల్ టికెట్, బాల్ పెన్ మాత్రం వెంట తేచ్చుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. పరీక్షకు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయనున్నారు. థర్మల్ స్క్రీనింగ్ తర్వాతనే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించనున్నారు.

255 మందితో పటిష్టమైన బందోబస్తు

గ్రూప్-1 ప్రిలిమినరీ రాత పరీక్ష సందర్భంగా ఎలాంటి అవా ంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా 255 మందితో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడానికి సీపీ శ్వేత అధ్వర్యంలో తగు చర్యలు తీసుకుంటున్నారు. ఇద్దరు అడిషనల్ డీసీపీలు, ముగ్గురు ఏసీపీలు, 13 మంది సీఐలు, 21 మంది ఎస్ఐలు, 216 మంది ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిని స్టేబుళ్లు, మహిళ కానిస్టేబుళ్లు, హోంగార్డులతో మొత్తం 255 మందితో పటిష్టమైన బందో బస్తు ఏర్పాటు చేయనున్నారు. అలాగే 5 రూట్ మొబైల్స్, 5 ఎస్కార్ట్ బృందాలను ఏర్పాటు చేస్తున్నారు.

సమన్వయంతో పని చేసి పరీక్షను విజయవంతం చేయాలి

అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి టిఎస్ పిఎస్‌సి గ్రూప్-1 ప్రిలిమినరీ రాత పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులు, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈనెల 16న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కేంద్రంలోని 20 కేంద్రాలలో పరీక్ష నిర్వ హించడం జరుగుతుందాన్నరు. టిఎస్‌పిఎస్‌సి నిబంధనల మేరకు సమర్థవంతంగా పరీక్ష నిర్వహించడానికి జిల్లాలో 5 రూట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించి పరీక్ష విజయవంతం చేయాలన్నారు. పరీక్ష సమయానికి కంటే 2 గంటలు ముందుగానే ఉదయం 8.30 నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. ప్రతి అభ్యర్థిని క్షుణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. మహిళా అభ్యర్థులను పరిశీలించడానికి మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. కంటి చూపు లేని అభ్యర్థలు పరీక్ష రాసేందుకు సహాయకులను నియమించాలన్నారు. ఉదయం 10.15 తర్వాత ఎట్టి పరిస్థితుల్లో అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించొద్దన్నారు. పరీక్ష అనంతరం జవాబు పత్రాలను జాగ్రత్తగా ప్యాకింగ్ చేయాలన్నారు. సమీక్షలో సీపీ ఎన్.శ్వేత, జిల్లా అదనపు కలెక్టర్లు ముజామిల్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ మహేందర్, అర్డీఓ అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగసానిపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి

-నాగ్సాన్‌పల్లిలో విగ్రహం ఆవిష్కరణ

పాపన్నపేట, అక్టోబరు 14, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి అని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ అన్నారు. మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లిలో శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీంతో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ ధనిక, బీద తారతమ్యం లేకుండా ప్రతి పౌరుడికి రాజ్యాంగం ద్వార సమాన హక్కులు కల్పించిన మహానుబావుడు అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంజీవరెడ్డి, గ్రామ నాయకులు సామేల్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు నెలకొరిగిన వర పంటలు

చిన్నశంకరంపేట,అక్టోబర్ 14, ప్రభాతవార్త: పట్టణ కేంద్రంతో పాటు గజగట్లపల్లి, శాలిపేట, మడూర్, చందాపూర్, మిర్జాపల్లి, గవ్వలపల్లి, సూరారం తదితర గ్రామాలలో శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి వరి పంటలు నేలకోరిగాయి. చెతికోచ్చిన పంట ఆకాల వర్షంతో అన్నదాత తీవ్రంగా నష్టపోయాడు. చాలా గ్రామాలలో మరో రెండు రోజుల్లో వరి కోతలు మొదలవుతున్న తరుణంలో వర్షం కురవడంతో అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చెతికందితే పంట కోసం చేసిన అప్పులను తిర్చవచ్చని అనుకున్న రైతుకు వరుణుడు నిరాశ మిగిల్చాడు.

మెల్లమెల్లగా.. చెల్లింపులు

- రివకరీలో నిమగ్నమైన మెప్మా అధికారులు
- కొంతమేరకు సహకరిస్తున్న వీధివ్యాపారులు

రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 14, ప్రభాతవార్తః

కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్భర్ అభియాన్ పథకం (పిఎం స్వనిధి) పేరుతో పట్టణాల వారిగా వీధి వ్యాపారులను గుర్తించి రుణాలను మంజూరు చేసింది. తక్కువ మొత్తాన్ని నెలసరి వాయిదా పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుందనే నిబంధనను పొందుపర్చింది. ఆయా బ్యాంకర్లకు ఇవ్వాల్సిన లక్ష్యాలను విధించింది. దీంతో కరోనా కష్టకాలంలో ఇబ్బందుల్లో ఉన్న వీధి వ్యాపారులకు రుణాలు ఇప్పించేందుకు మెప్మా సిబ్బంది రెండు దఫాలుగా సర్వేను నిర్వహించి వేల సంఖ్యలో వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులను మంజూరు చేశారు. అందులో కొంతమంది వీధివ్యాపారులకు గతంలో కూడా ఇతరత్ర రుణాలు ఉన్నాయని, వారు తీసుకున్న రుణం చెల్లించరనే ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన బ్యాంకర్లు రుణాలను ఇచ్చేందుకు ఆసక్తి చూపలేదు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధులు రంగంలోకి దిగి, బ్యాంకర్లపై ఒత్తిడి పెంచి వారికి రుణాలు అందేలా కృషి చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రస్తుతం కొంత కాలంగా కొంతమంది వీధి వ్యాపారులు నెలసరి వాయిదాలు చెల్లించకపోవడం అనేది బ్యాంకర్లకు తలనొప్పిగా తయారైంది. ఫలితంగా మెప్మా ఆర్‌పీలు, సీవోలు, ఓబీలు రుణగ్రహీతల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుంది.

పూచీకత్తు లేకుండానే....

ఎలాంటి హామీ పత్రాలు లేకుండా కేవలం వెండింగ్ సేలింగ్ కార్డు అర్హతతో స్వనిధి పథకం కింద ఒక్కో వీధి వ్యాపారికి రూ.10వేల రుణం బ్యాంకుల ద్వారా అందించారు. ఈ రుణం పొందడానికి ఎలాంటి పూచికత్తు అవసరం లేదు. తీసుకున్న రుణం వాయిదా పద్ధతిలో 12 నెలలలో తిరిగి చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం 7 శాతం వడ్డీ భరిస్తుంది. అంతే కాకుండా ఆ రుణం సకాలంలో చెల్లించిన వారికి రెట్టింపు రుణం రూ.20వేల రుణం కూడా చాలా వరకు అందించారు.

డిజిటలీకరణకు ప్రోత్సాహం....

వీధి వ్యాపారులకు ఆర్థిక చేయూతతో పాటు నగదు రహిత డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడం పీఎం స్వనిధి పథకం ప్రధాన లక్ష్యం. రూ.25 అంతకంటే ఎక్కువ మొత్తంలో నిర్ధిష్ట సంఖ్యలో డిజిటల్ లావాదేవీలు నిర్వహించిన వారికి ప్రతి నెలలో రూ.100 వరకు నగదు వాపసు చెల్లిస్తారు. డిజిటల్ చెల్లింపు నిర్వాహణదారులు, వివిధ నగదు రహిత సేవలు అందించే యాప్ సంస్థలతో వీధివ్యాపారులు సమన్వయం చేసుకుంటే నేరుగా వారి ఖాతాల్లో నగదు జమ చేసుకునే అవకాశం కల్పించారు. ఇలా జరిపిన లావాదేవీల మూలంగా పెరిగిన క్రెడిట్ స్కోరుతో భవిష్యత్‌లో అదనంగా రుణం పొందే వీలు కల్పించారు.

రామాయంపేట మున్సిపాలిటీ

వీధివ్యాపారుల వద్ద వివరాలు సేకరిస్తున్న ఆర్‌పిలు

(యుఎల్‌బీ) పరిధిలో ఇలా...

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మెప్మా, బ్యాంకర్లు సంయుక్తంగా మొదటివిడతలో ఒక్కొక్కరికి రూ.10వేల రుణం చొప్పున 562 మంది వీధివ్యాపారులకు అందించగా, రెండవ విడతలో 77మంది వీధి వ్యాపారులకు రూ.20 చొప్పున రుణాలను పంపిణీ చేశారు.

తిరిగి చెల్లిస్తే....

రుణం తీసుకునే సమయంలో ఉండే ఆసక్తి వాయిదాలు చెల్లించే విషయంలో ఉండటం లేదని బ్యాంకర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అప్పుడప్పుడు ఆయా బ్యాంకర్లు, మెప్మా అధికారులు సమావేశమై రుణం తీసుకున్న వారి సంఖ్య, వాయిదా చెల్లించిన వారు ఎంతమంది, ఎంతమంది చెల్లించడం లేదు, కారణాలేంటి అన్న విషయాలపై దృష్టి సారిస్తున్నారు. తీసుకున్న రుణం తిరిగి గడువులోగా చెల్లిచడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. ముఖ్యంగా వాయిదాలను విధిగా చెల్లిస్తే వడ్డీ మొత్తం తిరిగి వారి ఖాతాల్లోనే జమ అవుతుంది. దీంతో పాటుగా అదనంగా రుణాన్ని పొందేందుకు వీలుంటుందని చెబుతున్నారు.

రుణాలు చెల్లింపులకు సహకరిస్తున్నారు
ఇందిర, మెప్మా పీడీ, మెదక్

వీధి వ్యాపారులకు ఆర్థిక చేయూతతో పాటు నగదు రహిత డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడం కోసం బ్యాంకుల సహకారంతో వీధి వ్యాపారులకు రుణాలు అందజేయడం జరిగింది. వాయిదాల చెల్లింపులలో కొంతమంది మాత్రమే మొండిగా ప్రవర్తిస్తున్నారని, మిగతా చాలా వరకు వీధి వ్యాపారులు తమకు సహకరిస్తున్నారని మెదక్ జిల్లా మెప్మా పీడీ ఇందిర తెలిపారు. వాయిదాలు చెల్లించని వారిని సైతం ఒప్పించి రుణాలు కట్టేవిధంగా మోటివేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వీధి వ్యాపారులకు మెప్మా ఆర్‌పిలు, సిబ్బంది, బ్యాంకు అధికారుల సహకారంతో మెదటి విడత, రెండవ విడతలతో పాటు కొన్ని ప్రాంతాలలో మూడవ విడత రుణాలు సైతం ఇప్పించామని, ఇంకా రుణాలు ఇప్పిస్తామని ఆమె తెలిపారు. కాగా ఇప్పటివరకు మెదక్ యుఎల్‌బీలో మొదటి విడతలో 1869 మంది వీధి వ్యాపారులకు రూ.10వేల చొప్పున రుణాలు ఇవ్వగా, రెండవ విడతలో 410 మందికి రూ.20వేల చొప్పున రుణాలు పంపిణీ చేశామని, ఇట్టి యుఎల్‌బీలో కొంతమంది వీధి వ్యాపారులకు మూడవవిడతలో రూ.50వేలు కూడా అందించామన్నారు. అందుకు తెలంగాణ రాష్ట్రంలోనే మెదక్ యుఎల్‌బి రెండవ స్థానంలో నిలిచిందని తెలిపారు. జిల్లా పరిధిలోని తూప్రాన్ యుఎల్‌బీలో మొదటి విడతలో 711 మంది వీధి వ్యాపారులకు రూ.10 వేలు ఇవ్వగా, రెండవ విడతలో 88 మంది వీధివ్యాపారులకు రూ.20వేలు అందించామన్నారు. నర్సాపూర్ యుఎల్‌బీలో మొదటివిడతలో 585 మంది వీధివ్యాపారులకు రూ.10 వేలు అందించగా, రెండవ విడతలో 164 మంది వీధివ్యాపారులకు రూ.20వేల చొప్పున రుణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇట్టి పథకం 2019 సెప్టెంబరులోనే ప్రారంభమైందని, 2024 వరకు కొనసాగుతుందని, ఇంకా చాలా వరకు వీధి వ్యాపారులకు తమ మెప్మా ఆర్‌పీలు, సీవోలు, సిబ్బంది సహకారంతో, బ్యాంకర్ల సహకారంతో రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్

రేపు ఈద్గగ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్

ఖైరతాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త: భారత్ జోడో యాత్రలో భాగంగా ఈ నెల 16న ఆదివారం ఉదయం 10 గంటలకు మక్తలోని ఈద్గగ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడ నుంది. యువత ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు. ఈ టోర్నమెంట్ కార్యక్రమాలకు స్థానికంగా ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరు కానున్నారని తెలిసింది. టోర్నమెంట్ చివరి రోజున విజేతలైన వారికి పలు బహుమతులు అందచేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల వారు సూచిస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరగకుండా స్థానికంగా ఉన్నటువంటి పోలీసులు అన్ని విధాలుగా గట్టి భద్రతా చర్యలను తీసుకోనున్నారు.

సమైఖ్య భారతి సేవా సంస్థలకు చేయూత

ఖైరతాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త: ఖైరతాబాద్ ప్రాంతంలో గల తుమ్మలబస్తీలోని సమైఖ్య భారతీ సేవా సంస్థ కమ్యూనిటీ హాల్‌కు దాదాపు 20 లక్షలు శ్లాబ్ తదితర వంటి అభివృద్ధి పనులకై ఎమ్మెల్సీ ఎం.ఎస్. ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్‌లు ప్రనత్యేక చొరవ తీసుకుని కమ్యూనిటీ హాల్‌కు చేయూత నందించారు. దశాబ్దాల క్రితం తమ్మలబస్తీలో అన్ని వర్గాల వారికి కమిటీలో స్థానం కల్పించిన సమైఖ్య భారతి గతంలో అవార్డును కూడా పొందిందని స్థానికంగా కొందరు చెబుతున్నారు. స్థానికంగా ఎలాంటి అభివృద్ధికైనా ఇక్కడి సేవాసంస్థ నుంచి శ్రీకారం చుడతామని సేవాసంస్థ ప్రతినిధుల బృందం పేర్కొంటోంది.

పరిశుభ్రత అందరి బాధ్యత: లావణ్య

సిబ్బందితో పరిశుభ్రత పనులు చేయిస్తున్న లావణ్యశ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లో ఎప్పటికప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు పరిశుభ్రతను అందించాలని డివిజన్ కార్పోరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ జిహెచ్ఎంసి, ఎస్ఎఫ్ఎ, పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. శుక్రవారం డివిజన్‌లోని శంకర్‌నగర్ బాటాలైన్‌లో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి వర్షాల కారణంగా పెరిగిన గడ్డిని ఆమె తొలగించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రమైన ప్రాంతం, వాతావరణాన్ని కల్పించవలసిన బాధ్యత సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతినిధులపైన ఉందని, ఇందుకు అందరం కలిసి కృషి చేస్తే సాధ్యం కానిదంటూ అనేది ఏమిలేదన్నారు.

ఆడపిల్లల వివాహానికి షాదీముబారక్ పథకం ఎంతో మేలు: ఎమ్మెల్యే సాయన్న

కల్యాణ లక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న, తహశీల్దార్ హసీనా తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: ఆడపిల్లల వివాహానికి తల్లిదండ్రులకు భారం పడకుండా ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళా ్యణ లక్ష్మీ షాదీముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. తిరుమలగిరి మండలానికి చెందిన 22 మందికి మంజూరైన షాదీ ముబారక్ చెకు ్కలను శు క్రవారం ఎమ్మెల్యే సాయన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి తహశీల్దార్ హసీనా బేగం, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, పిట్ల నాగేశ్, పెద్దాల నర్సింహ్మ, ముప్పిడి మధుకర్, దేవులపల్లి శ్రీను, ఉమా శంకర్ తదితరులు వేణుగోపాల్ రెడ్డి, సదానంద్ గౌడ్ పాల్గొన్నారు.

మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కలెక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ బాకీ

సర్టిఫికెట్ అందుకుంటున్న కరాటే మాస్టర్ అబ్దుల్ బాకీ

కూకట్‌పల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరాటే మాస్టర్ అబ్దుల్ బాకీ మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. స్టేట్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ చేతుల మీదుగా శుక్రవారం సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ బాకీ మాట్లాడుతూ ఆత్మరక్షణతో పాటు శారీర ధారుడ్యానికి కరాటే తోడ్పాటు అందిస్తుందని చెప్పారు. తనను ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ జహంగీర్ మజర్, రామస్వామి, విజయ్‌కుమార్, కనకరాజులు పాల్గొన్నారు.

పెండింగు పనుల పరిష్కారం

యూసుఫ్ గూడ, అక్టోబర్ 14, ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ను పూర్తిస్థా యిలో పరిష్క రించేందుకు తగిన విధంగా కృషి చేయడం జరుగుతుందని కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. శుక్రవారం పండిత్ నెహ్రూనగర్‌లో మంచినీటి పైప్‌లైన్ పనుల కోసం రోడ్డు నిర్మాణం కోసం పాదయాత్ర నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అధ్యర్థిని గెలిపించాలని చౌటుప్పల్‌లో ప్రచారం చేస్తున్న మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

అభివృద్ధికి మోడల్‌గా సనత్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, అక్టోబర్ 14 ప్రభాతవార్త : ప్రజల అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం బన్సీలాల్‌పేట్‌లో దాదాపు రూ. 97 లక్షల రూపాయల విలువ చేసే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించేందుకు పాదయాత్ర చేస్తు మధ్యమధ్యలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలను జారీ చేశారు. ముందుగా గాంధీనగర్‌లో రూ. 45లక్షల 50వేలతో కమిటీహాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం గొల్లకొమురయ్య కాలనీలో రూ. 15లక్షల రూపాయల వ్యాయంతో చేపట్టనున్న సివరేజీ పైప్‌లైన్ పనులు, గొల్లకొమురయ్య కాలనీలోనే రూ. 12లక్షల వ్యాయంతో చేపట్టనున్న సివరేజీ పైప్‌లైన్ పనులు, న్యూ బోయిగూడలోని ఏ1 మటన్‌షాప్ వద్ద రూ. 9.80లక్షల వ్యాయంతో చేపట్టనున్న వాటర్‌పైప్ లైన్ పనులు, డాన్‌బాస్కో హాస్టల్ వద్ద రూ. 6.75 లక్షల వ్యాయంతో చేపట్టనున్న వాటర్‌పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలో

బన్సీలాల్‌పేట్‌లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాట్లు, పార్కుల అభివృద్ధి వంటి అనేక రకాల కార్యాక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధికి సనత్‌నగర్ నియోజకవర్గంను మోడల్‌గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ హేమలత, డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్‌వర్క్స్ జీఎం రమణారెడ్డి, ఎలక్ట్రికల్ డీఈ శ్రీదర్, హార్టీకల్చర్ అధికారి రాఘవేందర్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ క్రిస్టోఫర్, నాయకులు రాజు, ప్రేం, లక్ష్మీపతి, అబ్బాస్, రజాక్, కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు.

మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిరెడ్డి విజయం ఖాయం : సత్యంశ్రీరంగం

మూసాపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త : మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిరెడ్డి నామినేషన్ సందర్భంగా మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామంలో నిర్వహించిన బైక్ ర్యాలీ కార్యక్రమానికి టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యంశ్రీరంగం ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ దేశ ఆస్తులను అమ్ముతూ జాతిని విచ్ఛిన్నం చేస్తున్న బిజెపిని మునుగోడు గడ్డపైన అడుగుపెట్టనీవ్వకపోవడమే మంచిదన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపిన బిజెపిని ఓడిస్తేనే వాటి ధరలు తగ్గుతాయని చెప్పారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని అప్పుల కుప్పగా చేసి తాకట్టు పెట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, టిఆర్ఎస్ పాలనలో ప్రజలకు 5లక్షల కోట్ల అప్పు మిగిలిందన్నారు. ఎన్నికల వాగ్దానాలు, హామీలను అమలు చేయని టిఆర్ఎస్ ప్రభుత్వానికి మునుగోడు ప్రజలు బుద్ధి చెప్పాల్సిందే నన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపి, టిఆర్ఎస్‌లను దూరం పెట్టి కాంగ్రెస్ అభ్యర్థి స్రవంతిని గెలిపిస్తేనే తెలంగాణలో సంక్షేమ రాజ్యం వస్తుందన్నారు. అందరికీ అందుబాటుల ఓ

బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సత్యంశ్రీరంగం

ఉండే కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన మునుగోడు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, తూము వేణు, మధుగౌడ్, క్రిష్ణరాజ్‌పుత్, నరసింహాయాదవ్, శ్రీనివాసులు, ప్రకాష్ ముదిరాజ్, నరసింహాచారి, పాండు శేఖర్ గజానంద్, పవన్, గ్రామపార్టీ అధ్యక్షులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ ద్వారా పరిసరాల పరిశుభ్రత

చిక్కడపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త: అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయం ఆవరణలో టెలికం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 'స్వచ్ఛభారత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పెషల్ క్యాంపెయిన్-20 పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయం ఆవరణలో శుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో టెలికం శాఖ తెలంగాణ జాయింట్ కంట్రోలర్ సిఎం.సంపార్, నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, కార్యదర్శి పద్మ జలతో పాటు టిలికం శాఖ ఉన్నతాధికారులు, పాఠకులు, పోటీ పరీక్షల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నివాస, కార్యాలయాల పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతను పాటించడం ద్వారా రోగాలు దరిచేరవన్నారు. విదేశాల్లో స్వచ్ఛతకు ప్రాధాన్యతను ఇస్తున్నారని, ఇదే తరహాలో మన ప్రదేశాలోన్ల కూడా పరిసరాలను పరిశుభ్రతను ఆలవాటు చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో టెలికం శాఖ ఎకౌంట్స్ ఆఫీసర్ ఎ.శశికాంత్, కిరణ్‌కుమార్, అధికారులు బసంత్‌కుమార్, టి.భాను, పీఆర్ఓ ఆనంద్‌కుమార్, గ్రంథాలయ అధికారులఉ అవినాష్, సుకేష్ పాల్గొన్నారు.

నగర కేంద్ర గ్రంథాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన దృశ్యం

ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి : ప్రకాశ్‌గౌడ్

మణికొండ అల్కాపూర్‌లో యోగా సర్కిల్ ప్రారంభం

నార్సింగి, అక్టోబర్ 14 ప్రభాతవార్త : ప్రజలందరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్‌లో యోగా సర్కిల్‌ను, అలాగే రూ.88.లక్షలతో నిర్మించిన రోడ్లను చైర్మన్ నరేందర్ ముదిరాజ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. యోగా సర్కిల్ వద్ద స్థానికులు చేసిన సూర్య నమస్కారాలు, ఆసనాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రాంత ప్రజలు ఆరోగ్యం కన్నా ఆదాయం సంపాదించడంపైనే అధిక శ్రద్ధ పెడుతున్నారన్నారని పేర్కొన్నారు. సంపాదనతో సంతోషమయమైన జీవితంను గడుపాలంటే ఆరోగ్యంగా ఉండాలన్న వాస్తవంను మరిచిపోకూడదని సూచించారు. ఆదాయం కోసం రోజులో 8.నుంచి 10.గంటల పాటు కష్టపడుతున్న ప్రజలు ఆరోగ్యం కోసం రోజులో కనీసం గంట సమయంను వెచ్చించకపోవడం విచారకరమన్నారు. ప్రతీ ఒక్కరూ సూర్యోదయానికి ముందే నిద్ర లేచి, కాలకృత్యాలు తీర్చుకొని నడక, ఆసనాలు, ప్రాణాయామం, యోగ, కసరత్తు వంటివి చేయాలని తెలిపారు. మణికొండ మున్సిపల్ ప్రజలు ఈ యోగా సెంటర్‌కు వచ్చి ఆరోగ్యంను మెరుగు పర్చుకోవాలని

మణికొండ మున్సిపాలిటీలోని అల్కాపూర్‌లో యోగా సర్కిల్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

సూచించారు. అలాగే ప్రజలకిచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపుతున్నామన్నారు. అభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, కుల మత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఫల్గుణ్ కుమార్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

19న చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవం

తెలంగాణ ఉద్యమ తొలి తరం నాయకుడు మాజీ ఎంపి ఆర్.సురేందర్ రెడ్డికి సద్భావనా అవార్డు ప్రధానం

చార్మినార్, అక్టోబరు 14 ప్రభాతవార్త : రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి అధ్వర్యంలో అక్టోబరు నెల 19వ తేదీ బుధవారం ఉదయం 10.30 గంటలకు చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావనా యా త్ర స్మారక సమావేశం జరుగతుందని సమితి చైర్మన్ జి.నిరంజన్ తెలిపారు.మాజీ ప్రధాన మం త్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ 1990 అక్టోబరు నెల 19వ తేదీన చార్మినార్ వద్ద పార్టీ పతాకాన్ని ఎగురు వేసిన అనంతరం జంట నగరాలలో సద్భావనా యాత్రను ప్రారంభించారని అప్పటి నుంచి ప్రతీ ఏడాది చార్మినార్ వద్ద సద్భావనా యాత్ర స్మారక సమావేశాన్ని నిర్వహిస్తునా ్నమని ఆయన తెలియజేశారు.టిపిసిసి అధ్యక్షులు,ఎంపి రేవంత్‌రెడ్డి చార్మినార్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని,ఈ సమావేశంలో నాలుగు సార్లు ఎంపిగా,శాసన సభ్యుడిగా,ఎ.పి.స్టేట్ ఫైనాన్సియల్ కార్పొరేషన్ చైర్మన్‌గా విశిష్ట సేవలందించిన ఆర్.సురేందర్ రెడ్డికి సద్భావనా అవార్డును ప్రధానం చేయనున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఎల్‌పి నాయకులు భట్టి విక్రమార్క, ఎంపి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,మాజీ సిఎల్‌పి నాయకులు కె.జానారెడ్డి,ఎ.ఐ.సి.సి. కార్యదర్శులు నదీం జావిద్, రోహిత్ చౌదరీ, మాజీ పిసిసి అధ్యక్షులు వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, మాజీ మంత్రులు దామోదరం రాజానరసింహ, గీతారెడ్డి, మ ర్రి శశిధర్ రెడ్డి,మహ్మద్ అలీ షబ్బీర్, మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మాజీ శాసన సభ్యులు ఎం.కోదండరెడ్డితో పాటు పలువురు పాల్గొంటున్నారని నిరంజన్ వెల్లడించారు.

ప్రజలకోసం రాజీనామా అని చెప్పడం విడ్డూరంగా ఉంది

సికింద్రాబాద్, అక్టోబర్ 14 ప్రభాతవార్తః తన స్వలాభం కోసం పార్టీ మారిన రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం రాజీనామ చేశానని చెప్పడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. శుక్రవారం సనత్‌నగర్ నియోజకవర్గంలోని బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో రూ. 97లక్షల వ్యాయంతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికలలో బీజేపీ, ఎమ్మెల్యేలు గెలుపొందిన దుబ్బాక, హుజూరాబాద్ నియోజకవర్గాలలో ఇప్పటి వరకు ఎన్ని నిధులు ఖర్చు చేశారో, ఎం అభివృద్ధి చేశారో తెలపాలని మంత్రి డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని, వారిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే బీజేపీ నేతలకు కులాలు, మతాలు గుర్తుకు వస్తాయని ధ్వజమెత్తారు. అభివృద్ధి పనులు ఏమైన చేయాలంటే అది రాష్ట్ర ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తార్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యాక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాల్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్‌ల పంపిణీ, రైతుబందు కింద రైతులకు పంట పెట్టుబడి అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలననే ఆలోచనతో కులవృత్తులను ప్రోత్సహించే విధంగా అనేక కార్యాక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యాక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ప్రజలను ఆదుకుంటున్నాయని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తాను ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు ఎన్ని నిధులు తీసుకువచ్చారో, తనను గెలిపించిన ప్రజలకుక ఏం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. అభివృద్ధిలో పోటీ పడాలి తప్ప, నోటికి వచ్చినట్లు మాట్లాడితే ప్రజలకు ఏం మేలు జరుగుతుందని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆరే శ్రీరామ రక్ష అన్న విశ్వాసంతో ప్రజలు ఉన్నారని, మునుగోడు ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తప్పకుండా విజయం సాధిస్తారన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీలో మెగా జాబ్ మేళా

తార్నాక, అక్టోబర్ 14 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీలోని నుపుణ, సేవా ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం ఉస్మానియా హ్యుమన్ క్యాపిటల్ డెవలప్‌మ్మెంట్ సెంటర్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 15 నుంచి 17 వరకు మోగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని నిపుణ సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 250 మందికి పైగా కంపెనీల నుంచి ప్రతినిదుల బృందం పాల్గొంటారని వారు చెప్పారు. ఈ మేళా ద్వార సుమారు 20వేల ఉద్యోగాలను నిరుద్యోగులు పొందనున్నారు. ఇప్పటికే లక్షాయాభై వేలకు పైగా అభ్యర్థులు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో జాబ్ మేళాలో పాల్గొంటున్నారని చెప్పారు. ఉస్మానియా హుమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ సెంటర్, ఐ స్టాండ్ ఫర్ వారియర్స్ సంస్థ, ఎబీవీ ఫౌండేషన్, కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్,ఐఎఫ్ఐఎన్ గ్లోబల్, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం, దేవికి ఫౌండేషన్, రైజ్ ఫౌండేషన్, జేడీ ఫౌండేషన్ లసౌజన్యంతో ఈ జాబ్ బేళా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా నిపుణ సంస్థ పౌండర్, సేవా ఇంటర్నేషన్ మూబర్ సుభద్రరాణి, హెచ్‌సిడిసి ఓయూ డైరెక్టర్ స్టివెన్ సన్, టీడీఎఫ్ యుఎస్ఏ మెంబర్ అరుణ్‌కుమార్, ఐస్టాండ్ ఫర్ వారియన్స్ ఫౌండర్ హరికృష్ణ, ఐఎఫ్ఐఎన్ గ్లోబల్ సంస్థ శేశాద్రి వనజులా, నిపుణ నిర్వాహకులు హర్ష, కిర్తిక్ తదితరులు పాల్గొని జాబ్ మేళాకు సంభందించి రూపొందించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

జాబ్ మేళా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

విద్యార్థుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి

ప్రభుత్వవిప్ గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 14, ప్రభాతవార్త : విద్యార్థుల అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫామ్‌లను ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ కార్పోరేటర్ మాధవరం రోజాదేవిరంగారావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తుందన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో 850మంది విద్యార్థిని విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్‌ని ప్రభుత్వ ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం గవర్నమెంట్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం ఉచితంగా పుస్తకాలు, ఉచిత యూనిఫార్మ్స్, పాఠశాలకు కావలసినటువంటి సదుపాయాలన్నింటిని కూడ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు మంచి చదువుకుని ప్రభుత్వ ఉపాధ్యాయులకు, కన్న తల్లిదండ్రులకు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లను ప్రభుత్వవిప్ గాంధీ

వీధిదీపాలు శాశ్వత ప్రాతిపదికన వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలి

చిక్కడపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో వీధిదీపాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్) సంతోష్‌ను రామ్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం ఈఈని కలిసి సమర్పించారు. ఆర్టీసి కళాభవన్ నుంచి బావార్చీ, ఆర్టీసిక్రాస్‌రోడ్స్ మీదుగా వీధిదీపాల సమస్యలతో పాటు, గ్రూప్స్, సివిల్స్ సర్వీసెస్ కోచింగ్‌కు వెళ్లేవారితో పాటు అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మరోవైపు స్టీల్‌బ్రిడ్జ్ పనులు ప్రారంభం కావడంతో పాదచారులు, వాహనదారులు వీధిదీపాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఈఈ 10రోజుల్లోగా వీధిదీపాలు శాశ్వతప్రాతిపదికన వెలిగే విధంగా టెండర్లను పిలిచి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈఈని కలిసిన వారిలో టిఆర్ఎస్ సీనియర్ నేతలు సిరిగిరి శ్యామ్, వెంకటేశ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని యువకుడు మృతి

నాంపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త : నాంపల్లి (హైదరాబాద్) జీఆర్‌పి పరిధిలో పట్టాలు దాటుతుండగా గురువారం రాత్రి 11.20గంటలకు గుర్తుతెలియని రైలు ఢీకొని గుర్తుతెలియని యువకుడు మృతిచెందాడు. హైదరాబాద్ జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ ఆర్.శ్రీనివాసులు తెలిపిన వివరాల్లోకి ప్రకారం ... బోరబండ హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటర్లు నంబరు 171/7-9 వద్ద వేగంగా వస్తున్న రైలును గమనించక పట్టాలు దాటుతున్న యువకుడిని ప్రమాదవశాత్తు రైలు ఢీకొనగా తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయస్సు 25-30

దుర్గమ్మ గుడి పునర్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

దుర్గమ్మ గుడి పునర్ నిర్మాణ పనులకు భూమి పూజ

కొమురవెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని రసులాబాద్ గ్రామంలో దుర్గమ్మ గుడి పునర్ నిర్మాణం కుల పెద్దల సమక్షంలో శుక్రవారం సర్పంచ్ శంకుస్థాపన చేశారు. దుర్గమ్మ గుడి నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. దుబ్బుల పూజరులతో గ్రామ మహిళలు పెద్ద యెత్తున్న అమ్మవారికి జల్ల కడవలతో అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామంలో వివిధ కుల పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో అభివృద్ధి పనుల పరిశీలన

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

కొమురవెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో రూ.12 కోట్లతో నిర్మించ తలపెట్టిన క్యూ కాంప్లెక్స్ నిర్మాణం పనులను దేవాదాయశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్లికార్జున్‌రెడ్డి, ఆలయ చైర్మన్ గీస భిక్షపతి, డీఈ రాజేశ్వరరావు, సిబ్బంది శుక్రవారం పరిశీలించారు. క్యూకాంప్లెక్స్ నిర్మాణ పనుల టెక్నికల్ అమోదం కోసం పరిశీలన చేశారు. త్వరలో టెండర్ పిలిచి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అలాగే మహా మండప నిర్మాణం పనులు, లడ్డూ ప్రసాదాలు తయారీశాల, దేవాలయంలో జరిగే వివిధ పనులను పరిశీలించారు. అలయ అభివృద్ధి కోసం జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను అదేశించారు.

'కాయిత'కు సర్వేపల్లి అవార్డు ప్రదానం

కాయిత నారాయణరెడ్డికి అవార్డునుఅందచేస్తున్న మంత్రి, మాజీ స్పీకర్

హుస్నాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త : పట్టణంలోని సర్ సివి రామన్ పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కాయిత నారాయణరెడ్డికి అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో డాక్టర్ సర్వేపల్లి రాదాకృష్ణన్ అవార్డును రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి మహమూద్‌అలీ, మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రభత్వ ఆమోదిత పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు,తమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

అభివృద్ధి నిధులపై సమావేశం... హాజరైన ఎంపిపి

ఆసుపత్రి అభివృద్ధి నిధుల సమావేశంలో ఎంపిపి తదితరులు

అక్కన్నపేట, అక్టోబరు 14, ప్రభాతవార్త: అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి అభివృద్ధి నిధుల గురించి శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ఎంపిపి మాలోతు లక్ష్మి భీలునాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మారుమూల ప్రాంత ప్రజలకు ఆరోగ్య కేంద్రం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోన్నారన్నారు. ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ చొరవతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా అనారోగ్యాల బారినపడ్డవారికి మౌలిక సదుపాయాలు అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు సౌమ్య, విజయ్‌రావు, శ్రీనివాస్, ఎంపిటీసి లింగాల శ్రీనివాస్, నందారం సర్పంచ్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గౌరారంకు చేరుకున్న అయ్యప్పస్వాములు

వర్గల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త): కరీంనగర్, సిద్దిపేట ప్రాంతాల నుండి పాదయాత్రగా బయల్దేరిన అయ్యప్పస్వాములు శుక్రవారం వర్గల్ మండలం గౌరారంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుస్వాములు గడప నాగరాజు, సంగం మధుసూదన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. 45 రోజుల పాటు ఈ పాదయాత్ర కొనసాగుతుందని, 1400 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేసుకొని శబరిమలైకి చేరుకొని స్వామివారిని దర్శించుకోనున్నట్లు తెలిపారు. వంద మంది అయ్యప్పస్వాములు ఈ పాదయాత్ర చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు నాయకం లక్ష్మణ్, బాచిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, దుర్గారెడ్డి, రాజేందర్, రాజ్‌కుమార్, అశోక్‌గౌడ్, వంగపల్లి హరీష్, ఠాకూర్, ప్రతాప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలపై రైతులకు సూచనలు

అక్కన్నపేట అక్టోబర్ 14, ప్రభాతవార్త : కంకులు ఏర్పాడే దశలో ఉన్న వరిలో కాండం తొలిచేపురుగు ఉధృతి ఎక్కువగా ఉందని దాని నివారణకు ఒకసారి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా క్లోరాంత్రినిలిప్రోల్ పిచికారి చేయాలని అక్కన్నపేట వ్యయసాయ విస్తరణ అధికారి సభిహ అన్నారు. శుక్రవారం అక్కన్నపేటలోని వరి పంట సందర్శించి మాట్లాడుతూ అక్టోబర్ మాసంలో వర్షాలు కురువడంవల్ల గింజమచ్చ తెగలు, మానిపండు తెగల్లు ఆశించే ఆస్కారం ఉందన్నారు. వరి పంట పూర్తిగా ఈనిన తర్వాత ఒకసారి స్పైరోమెఫిన్, ప్రొపికొనజోల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల గింజ మచ్చ తెగలు,కంకినల్లి అదుపు చేయవచ్చని సూచించారు.

వరిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయ విస్తరణాధికారి సభిహ

రూ. కోటితో వృద్ధాశ్రమం నిర్మాణానికి శ్రీకారం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ఆలంబన కరువై అలమటిస్తున్న అనాథ.. అభాగ్యలకు అండగా ఆత్మీయ భరోసాగా ప్రభుత్వం వృద్ధాశ్రమాలు నిర్మించడానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోనే మోడల్‌గా సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి శివారులో ఎకరం స్థలంలో రూ.కోటితో అద్భుతమైన వృద్ధా శ్రమం నిర్మించడానికి చర్యలు చేపట్టారు. మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా వృద్ధాశ్రమానికి త్వరలో శ ంకుస్థాపన చేయనున్నారు. అనాథ వృద్ధులకు..ఆర్థిక స్థోమత లేని కొడుకులు చూసుకోలేని వృద్ధులకు ఆత్మీయ భరోసాగా మనోధైర్యాన్ని ఇవ్వనున్నారు. ఆధ్యాత్మిక చింతన..ప్రశాంత జీవితం ఇచ్చేలా ఎంతో ఉపయోగపడేలా వృద్ధాశ్రమం నిర్మించనున్నారు. ప్రశాంత జీవితం ఇచ్చే వృద్ధాశ్రమంలో మెడిటేషన్, యోగ శిక్షణ అధ్యాత్మిక తరగతులు ఇలా ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. రూ.కోటితో నిర్మించే వృద్ధాశ్రమంలో సుమారు వంద మంది ఉండేలా 4 గదులు, కిచెన్ డైనింగ్ హాల్‌తో అధునాతన సౌకర్యాలు, రాష్ట్రంలోనే మోడల్‌గా ఈ వృద్ధాశ్రమం నిర్మించనున్నారు.

వృద్ధులకు ఎంత సేవ చేసినా తక్కువే

మంత్రి హరీష్‌రావు

వృద్ధ వయస్సు వరకు మన కోసం ఎంతో సేవ చేసిన వారికి మనకు చేతనైనంత సేవ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. అనాథలుగా ఉన్న..అభాగ్య వృద్ధులకు ఎంతో కొంత సేవ చేసే విధంగా వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జీవితకాలం పిల్లలు సమాజం కోసం ఎంతో సేవ చేసిన వయోవృద్ధులకు తిరిగి మనం ఎంత చేసినా తక్కువేనని మంత్రి పేర్కొన్నారు. వయోవృద్ధులకు సేవ చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ప్రభుత్వం రూ.కోటితో నిర్మించే వృద్ధాశ్రమం వృద్ధులకు వారి బాధలు, మానసిక ఒత్తిడిని మరిపించే అనంద నిలయంగా మారుతుందన్నారు. పేద, అర్థిక స్థోమత లేని అనాథులుగా ఉన్న వృద్ధులకు ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

హుస్నాబాద్, అక్టోబరు 14,ప్రభాతవార్త హుస్నాబాద్ మండలం గాంధీ నగర్ గ్రామంలో బతుకమ్మ పర్వదినం రోజున ప్రమాదవవాత్తు గాయపడి మరణించిన పోచవేణి కొమురవ్వ కుటుంబంతో పాటు ఇదే ప్రమాదంలో గాయపడిన వనం సంపత్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక చందు,సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వైస్‌చైర్మన్ ఎగ్గిడి అయిలయ్య, మాజీ సర్పంచ్ బొంగోని శ్రీనివాసగౌడ్, వెన్న రాజు, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బెజ్జంకి, అక్టోబర్ 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల బాపురెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శు క్రవారం బాధిత కుటుంబీకులన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు, ఎంపిటిసి కొలిపాక రాజు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దీటి రాజులు పరామర్శించి ఓదార్చారు. వారి వెంట పార్టీనాయకులు మడుపు బాపురెడ్డి, బండిపెల్లి సత్యనారాయణ, బోనగిరి మహేష్, అట్లా లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

కొలుపుల శ్రీనివాస్ మృతి చెందడం బాధాకరం

తొగుట, అక్టోబర్ 14(దౌల్తాబాద్): దౌల్తాబాద్ సీనియర్ జర్నలిస్టు కొలుపుల శ్రీనివాస్ మృతి చెందడం బాధకరమని టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు కలకుంట్ల రంగావారి అన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అయన పార్థివ దేహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం పక్షణ వచ్చే సహాయని త్వరగా అందేలా చేస్తామన్నారు. సంఘం పక్షణ కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఉల్లేంగా సాయికుమార్, దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నగేష్, రాయపోల్ క్లబ్ అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు అనిమెల్ల బాల్‌నర్సయ్య, సంతోష్, కోశాధికారి జూపల్లి నర్సింలు, కో-అప్షన్ సభ్యులు ఎండి. కలిమొద్దీన్, జర్నలిస్టులు శంభు లింగం, నరేష్, గణేష్, మహేష్, నర్సింలు, రాజిరెడ్డి, అల్వాల కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.కాగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొని శ్రీనివాస్ పాడే మోశారు.

బాపురెడ్డి సంతాపసభలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

బాపురెడ్డికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

బెజ్జంకి, అక్టోబర్ 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల బాపురెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం అధ్వర్యంలో గ్రామ పంచాయతీ అవరణలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవితలు పాల్గొని బాపురెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపురెడ్డి మంచి నాయకుడు..ఆత్మీయుడని అభివృద్ధిలో ముందుండి గ్రామాన్ని ముందుకు నడిపించి అందరికీ అదర్శంగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పాకాల మహిపాల్‌రెడ్డి, కచ్చు రాజయ్య, రవీందర్‌రెడ్డి, ముక్కిస పద్మరాజిరెడ్డి, ముక్కిస తిరుపతిరెడ్డి, ముక్కిస తిరుపతిరెడ్డి, కరివేద సరోజన దేవేందర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి అనిల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీకి విరాళం

బిఆర్ఎస్‌కు విరాళం అందిస్తున్న ఇబ్రహీంపూర్ గ్రామస్తులు

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త : మంత్రి హరీష్‌రావు దత్తత గ్రామం బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా విరాళం ఇవ్వడంలో సైతం అదర్శంగా నిలిచింది. నారాయణరావుపేట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామం బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా లక్షా 20 వేల ఒక వంద పదహార్లు విరాళంగా ఇచ్చారు. సర్పంచ్ కె.దేవయ్య అధ్వర్యంలో కుల సంఘాల వారీగా చేసిన విరాళాన్ని మండల పార్టీ అధ్యక్షుడు కొనయ్యగారి ఎల్లయ్యకు వైఎస్ ఎంపిపి సంతోష్, సీనియర్ నాయకులు అప్పగించారు. ఇబ్రహీంపూర్ గ్రామం బిఆర్ఎస్ పార్టీకి భారీ విరాళం ఇచ్చి ఐక్యత చాటుకుంది. కుల సంఘాల వారీగా విరాళాలు సేకరించి బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించింది. కార్యక్రమంలో నగేష్‌రెడ్డి, ఉప సర్పంచ్ దేవయ్య, పార్టీ అధ్యక్షుడు రాజు, యూత్ విద్యార్థి అధ్యక్షుడు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

వాహనదారుడికి బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేస్తున్న దృశ్యం

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

రాయపోల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ షేక్ మహబూబ్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల పరిధిలోని గజ్వేల్- చేగుంట ప్రధాన రహదారి గుర్రాలసోఫా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించి పెండింగ్ ఉన్న చలాన్లను కట్టించారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే వాహనదారులు వాహనం యొక్క పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసన్స్ తప్పకుండా తనతోనే ఉంచుకోని డ్రైవింగ్ చేయాలని సూచించారు. వాహనంపై పెండింగ్ చలాన్లు ఉంటే ఎప్పటికప్పుడు అన్‌లైన్ ద్వారా క్లీయర్ చేసుకోవాలని తెలిపారు. వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని వాహనదారులకు సూచించారు. వాహన తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ భాస్కర్‌రెడ్డి, కానిస్టేబుల్ భాస్కర్ పాల్గొన్నారు.

యువత వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించాలి

-ఎమ్మెల్సీ యాదవరెడ్డి

జగదేవ్‌పూర్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త): నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి అవకాశాలను ఎంచుకుంటూ వ్యాపార రంగంలో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరి యాదవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన టీపాయింట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతులైన యువకులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదిరిచూడవద్దని, ప్రైవేట్ రంగాలలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, అదేవిధంగా వ్యాపార రంగంలో కూడా ప్రభుత్వ ఉద్యోగాలకు ధీటుగా ఆర్థికంగా స్థిరపడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల ఎంపిపి బాలేషంగౌడ్, స్థానిక సర్పంచ్ కొత్త లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఎక్బాల్, జగదేవ్‌పూర్ ఎంపిటిసి కవితశ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు చంద్రశేఖర్‌గుప్త, తెరాస నాయకులు కొంపల్లి శ్రీనివాస్, కొండపాక తెరాస అధ్యక్షుడు నూనె కుమార్, జగదేవ్‌పూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగని అయిలయ్య, నిర్వాహకులు బాల్‌రాజు, బాలు పాల్గొన్నారు.

టిపియుఎస్ మండల కార్యవర్గం ఎన్నిక

టేక్మాల్, అక్టోబరు 14, ప్రభాతవార్త: టియుపిఎస్ మండల కార్యవ ర్గాన్ని ఎన్నుకున్నట్లు కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. తపస్ టేక్మాల్ మండల శాఖ అధ్యక్షులుగా టి.నరేందర్(టేక్మాల్), ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా గురుచరణ్, శ్రీనివాస్, రేణుక, కార్యదర్శులుగా శరత్‌కుమార్, స్వప్న, కోశాధికారిగా రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైనా అధ్యక్షులు నరెందర్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌లు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి బాధ్యతలు కట్టబెట్టిన సంఘ సభ్య లకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యారంగా సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

విద్యార్థులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రవీందర్

నర్సాపూర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: విద్యార్థులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవిందర్ అన్నారు. శుక్రవారం కళాశాలలో స్కాలర్‌షిప్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవిందర్ మాట్లాడుతూ ఈకళాశాలలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల విధ్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న స్కాలర్‌షి ప్ లపై విధ్యార్థులకు అవగాహన ఉండాలన్నారు.ప్రతి విద్యార్థి స్కాలర్‌షిప్ కోసం బ్యాంక్ అకౌంట్ తీసుకోవాలని, ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. అదేవిదంగా 2022 ఏప్రిల్ తర్వాత లేటెస్ట్ ఇన్‌కమ్ సర్టిఫికెట్, కులధృవీకరణ పత్రాలు తప్పకుండా తీసుకురావాలని ఆయన కోరారు. ఈ మేరకు విధ్యార్థులు ప్రభుత్వ పథకా లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్కాలర్‌షిప్ ఇంచార్జీ ఎండి.బాసిత్‌అలీ, లెక్చరర్‌లు, విధ్యార్థులు పాల్గొన్నారు.

గంగరేణి చెట్టుకు ముడువుకడుతున్న అర్ఎంపి, పిఎంపిలు

గ్రామీణ వైద్యులను పట్టించుకోని ప్రభుత్వం

కొమురవెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : రాష్ట్రంలో 50 వేల మంది అర్ఎంపి, పిఎంపిలు ఉన్నారని ప్రభుత్వం స్పందించి శిక్షణ తరగతులు ప్రారంభించాలని గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ కోరారు. శుక్రవారం కొమురవెల్లి మల్లన్న ఆలయంలో గ్రామీణ వైద్యులు గంగరేణి చెట్టు వద్ద ముడుపుకట్టి, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడు వెయ్యి గంటల శిక్షణ ఇచ్చిందని తెలంగాణ ఏర్పడ్డ తర్వాత 428 జీవోను రద్దు చేసి మళ్లి 429 జీవోను అమలు చేయాలని శిక్షణ పొందిన అర్ఎంపి, పిఎంపి వైద్యులకు సర్టిఫికెట్లు జారీ చేయాలని శిక్షణ పొందని వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం గ్రామీణ వైద్యులను పట్టించుకోవడం లేదన్నారు. మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను అరోగ్యశాఖ్య మంత్రి హరీష్‌రావు స్పందించి అమలు చేయాలన్నారు. ప్రభుత్వం పట్టించుకోకుంటే హక్కుల సాధన కోసం ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు చింతల గణేష్, రామచం ద్రం, రాజు, కొలిపాక కనకయ్య, మలిపెద్ది సుధాకర్, రామచంద్రం, స్వామి, జిల్లా గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

కులవృత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం : జెడ్‌పిటిసి

చెరువుల్లో వదలడానికి చేప పిల్లలను అందజేస్తున్న దృశ్యం

వర్గల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త): పేద వర్గాల ఆర్థిక అభివృద్ధితోనే గ్రామీణ వ్యవస్థ బలోపేతం అవుతుందన్న లక్ష్యంతో సిఎం కెసిఆర్ కుల వృత్తులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నారని జెడ్‌పిటిసి బాలుయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎంపిపి లతారమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డితో కలిసి అవుసులోనిపల్లి, చౌదరిపల్లి, మైలారం, నెంటూర్, వేలూరు, శాకారం, తునికిఖాల్సా, గిర్మాపూర్, గోవిందాపూర్, శేరిపల్లి, మాదారం, వర్గల్ తదితర గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న నీటి వనరులలో సమృద్ధిగా నీరు వచ్చి చేరడంతో చేప పిల్లల పెంపకం లక్ష్యంగా ప్రభుత్వం ముదిరాజ్‌లు, గంగపుత్రులను ప్రోత్సహిస్తూ ఆదిశగా చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. అలాగే వారికి మోపెడ్‌వాహనాలు ఉచితంగా అందజేస్తూ చేపల విక్రయాల కోసం ఇబ్బందులు తొలగించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులు వంశీధర్, యాదగిరి, నేతలు పడిగె రాజు, భాస్కర్‌గౌడ్, పాండు, చంద్రయ్య, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అధిక సాంద్రత పత్తి సాగుపై క్షేత్ర ప్రదర్శన

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

మర్కుక్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త): అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం వల్ల దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ తెలిపారు. మండలంలోని గణేష్‌పల్లి, నర్సన్నపేట గ్రామాల్లో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుచేసిన రైతు దాసరి గణేష్ వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ మాట్లాడుతూ ఈపద్ధతిలో సాగుచేసిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.4వేలు రైతుల ఖాతాల్లో వేస్తుందని తెలిపారు. ఈ పద్ధతిలో వంగడాలు, పంటకాలం తక్కువగా ఉండటం వల్ల కాయలు, పూత త్వరగా రావడంతో పాటు ఒక్కో చెట్టుకు 20 నుండి 30 కాయలు కాస్తాయని అన్నారు. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ పద్ధతి సాగు చేస్తున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. ఎకరాకు 25 నుండి 30 కేజీల యూరియా, 15 కిలోల పొటాష్ ఎరువులను వేసుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మాధవిరాజిరెడ్డి, భాగ్యబిక్షపతి, ఏరువాక శాస్త్రవేత్త విజయ్, మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి, ఏఈఓలు విష్ణు వర్ధన్, రాశి కంపెనీ ప్రతినిధులు నవీన్, ఎల్‌వి.ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

లంపి స్కిన్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

బెజ్జంకి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : పశువుల పెంపకందారులు పశువులకు సోకే లంపి స్కిన్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలో పశువులకు లింపి స్కిన్ వ్యాధి సోకకుండా టీకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జెల్ల ఐలయ్య, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేయాలి

టిపిసిసి అధికార ప్రతినిధి పూజల హరికృష్ణ

నియామక పత్రాన్ని అందిస్తున్న టిపిసిసి అధికార ప్రతినిధి పూజల హరికృష్ణ

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త : ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు సామాజిక సేవ కార్యక్రమాలతోపాటు విద్యారంగ సమస్యలపై ఎప్పటికప్పుడు రాజీలేని పోరాటాలు చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి పూజల హరికృష్ణ పిలుపునిచ్చారు. జిల్లా ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమిస్తూ జాతీయ ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ఇంచార్జి అక్షయ్ లక్ర, రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్‌లుఅజ్మత్, ర్యాషాద్‌లకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్

న్యాల్‌కల్‌లో వర్షం కురుస్తున్న దృశ్యం

మండలంలో భారీ వర్షం

న్యాల్‌కల్, అక్టోబరు 14, ప్రభాతవార్త: మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని హద్నూర్, రుక్మాపూర్, గంగ్వార్, ముంగి, ఇబ్రహింపూర్ తదితర గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆకాల వర్షానికి సాగు వుతున్న పంటలు నీటిపాలయ్యాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో సాగవుతున్న సోయ పంటను రైతులు రాసులు చేసుకుంటున్నారు. పంటను కోసి రాసుల కోసం సిద్ధంగా ఉన్న తరుణంలో కురిసిన భారీ వర్షానికి పంట నీటిపాలవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. రైతులు పండిస్తున్న పత్తి, కంది పంటలు సైతం అకాల వర్షానికి పాడయ్యాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. వర్షాలతో దెబ్బతిన్న పంటల దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

వందమాటలను ఒక్క చిత్రంతో చెప్పొచ్చు

వాటర్ కలర్ ఔత్సాహికులు శ్యామ్ కర్రి

పటాన్‌చెరువు, అక్టోబరు 14, ప్రభాతవార్త: వంద మాటలను ఒక్క చిత్రం ద్వార అర్థమయ్యేలా చెప్పవచ్చని, ఇంటి ఆకృతిని రంగుల సచిత్రంగా రూపొందిస్తే సమయంతో పాటు డబ్బులు ఆదా అవుతాయని వాటర్ కలర్ ఔత్సాహికులు శ్యామ్ కర్రి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ఆకృతులను వాటర్ కలర్ ద్వార ప్రదర్శించడంపై శుక్రవారం వర్క్‌షాప్‌ను నిర్వహించగా శ్యామ్ కర్రి ప్రధాన వక్తగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్యామ కర్రి మాట్లాడుతూ నిర్మాణ రూపకల్పన ప్రక్రీయ ముఖ్యమైందని, ప్రాజెక్టు నిర్వహణను, స్పష్టమైన రూపాన్ని అందిస్తుందన్నారు. డిజైనర్ నిరంతరం సమీక్షిస్తూ తన సృజనాత్మక ఆలోచనలను అభివృద్ధి చేస్తారన్నారు. వర్తమాన వాస్తు శిల్పులు భావనలను ఏర్పరచుకోవాలని, అందరికి అర్థమయ్యేలా వివరించి చెప్పగలగాలన్నారు. అంతకు ముందు స్కూల్ ఆఫ్ ఆర్కిటెచ్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్‌కుమార్ అతిథిని విద్యార్థులకు పరిచయం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ శమంత్ కుమార్ వెంకటరత్నం భట్టు సమన్వయం చేశారు. బీఆర్క్ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

చట్టాలను అనుసరిస్తే సమయం ఆదా

-సీనియర్ సివిల్ జడ్జి సూరి క్రిష్ణ

ప్రసంగిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి సూరి క్రిష్ణ

న్యాల్‌కల్, అక్టోబరు 14, ప్రభాతవార్త: చట్టాలను అనుసరించి పనులు చేసుకుంటే సమయం, డబ్బు ఆదా అవుతుందని సీనియర్ సివిల్ జడ్జి సూరి క్రిష్ణ అన్నారు. మండల లీటల్ సర్వీసెస్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రేజింతల్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూరి క్రిష్ణ మాట్లాడుతూ చట్టాలకు లోబడి, చట్టాలను అనుగుణంగా పనులు చేసుకుంటే జీవనం ప్రశాంతంగా సాగుతుందన్నారు. సమాచార హక్కు, మోటారు వాహనాల, బాలకార్మిక నిర్మూలన, బాల్య వివాహ నిరోధక చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అందుకోవాలని సూచించారు. నిబంధనలకు లోబడి వాహనాలను రోడ్లపై తోలాలన్నారు. అత్యవసర సమయాల్లో 1098, 100కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది మాణెన్న, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీరునంల, ఎఎస్ఐ అక్బల్, హెడ్ కానిస్టేబుల్ బల్బీము, కానిస్టేబుల్లు సంగమేశ్, గ్రామ సర్పంచ్ కుత్బోద్దిన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

కారు బైక్ ఢీ.. ఇద్దరికి గాయాలు

కొల్చారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త: మెదక్ జిల్లా కొల్చారం మండలం పొతంశెట్టిపల్లి జాతీయ రహదారిపై శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. కారు బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటనస్థలికి చేరుకున్న స్థానికులు 108 వాహనంలో గాయపడిన ఇద్దరిని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన ఇద్దరూ హైదరాబాద్‌కు చెందిన వారిగా తెలుస్తుంది. కేసు నమోదు చేసిన కొల్చారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తహసీల్దార్‌కు సన్మానం

జగదేవ్‌పూర్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త): మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ రఘువీర్‌రెడ్డిని తెరాస మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుండ మల్లారెడ్డి స్థానిక నాయకులతో కలిసి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కావ్య దర్గయ్య తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ ఉపసర్పంచ్ బింగి మల్లేశం, తెరాస మండల అధికార ప్రతినిధి పరమేశ్వర్‌ముదిరాజ్, తెరాస నాయకులు నర్సింహ్మారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, నరేందర్, కనకయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

నిండు ప్రాణాలను బలితీసుకున్న నిర్లక్ష్యం

హుస్నాబాద్, అక్టోబరు 14,ప్రభాతవార్త : పట్టణంలోని సిద్దిపేట రహ దారిలోని ఒక పాఠశాల సమీపంలో ట్రాక్టర్ డ్రైవర్ తన నిర్లక్ష్యం కారణంగా తానే బలిఅయిన సంఘటన జరిగింది.తమ ఇంటి నిర్మాణం కోసం ఇసుకను పందిల్ల వాగునుండి ట్రాక్టర్‌లో తీసుకు వస్తూ అతివేగంతో నడుపుతూ నిర్లక్ష్యం వహించడం వల్ల డివైడర్‌ను ఢీకొని డ్రైవర్ దొంతరవేని శివక్రిష్ణ ట్రాక్టర్‌పై నుండి కిందపడి అక్కడికక్కడే ప్రాణాలు వదిలినట్లు హుస్నాబాద్ ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ తెలిపారు. శివక్రిష్ణ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోష్టుమార్టంకు తరలించినట్లు చెప్పారు.

మాట నెలబెట్టుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్

సంగారెడ్డి, అక్టోబర్ 14, ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెద్దమ్మతల్లీ దేవాలయ స్లాబ్ నిర్మాణ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం స్లాబ్‌కు అవసరమైన 21,0000 రూపాయల విలువైన కాంక్రీట్ వారు తన స్వంత నిధులతో వేయించడం జరిగింది. గ్రామ సర్పనంచ్ బేకు నీలమ్మ, మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

ఎడిషన్‌ను ప్రారంభించిన ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్

భారదేశం ప్రముఖ డిజిటల్ అండ్‌ఆన్‌గ్రామ్ మల్టీస్పోర్ట్స్ ప్లాట్‌ఫాం, స్పోర్ట్‌ఫర్ ఆల్ (ఎస్ఎఫ్ఏ),ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్ హైదరాబాద్ ఎడిషన్‌ను ప్రారంభించింది. ఇది అక్టోబర్ 8 నుంచి 22 వరకు పాఠశాలక్రీడా ఛాంపిన్‌షిప్‌లో ఒకటి. గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఎల్బీస్టేడియం(టెన్నిస్, కేవీబీఆర్ స్టేడియం (బ్యాడ్మింటన్, ఇందిరా పార్క్ (స్కేటింగ్)వరకు 4 ప్రసిద్ధ ప్రదేశాల్లో రెండు సంవత్సరాలవిరా మంతర్వాత నిర్వహించిన ఈ ఛాపిన్‌షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన 560 పాఠశాలలు పాల్గొంటాయి.

గ్రూప్-1 పరీక్షలు శాంతియుతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 14, ప్రభాతవార్త: జిల్లాలో ఈ నెల 16న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు శాంతియుతంగా, పాదర్శకంగా నిర్వహించాలని, అందుకు ఆయా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో గ్రూప్‌వన్ పరీక్షల ఏర్పాట్లు, చీఫ్ సూపర్డెంట్లు, లైజన్ అధికారులు, సహాయ లైజనింగ్ అధికారులకు పరీక్ష నిర్వహపై పునఃశ్చరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనలను తూడా తప్పకుండా అమలు చేయాన్నారు. గైడ్లైన్స్ అతిక్రమించరాదన్నారు. జిల్లాలో 26 కేంద్రాలలో 8654 మంది అభ్యర్థులు పరీక్షలకుహాజరు కానుండగా, 26 మంది చీఫ్ సూపర్టెంట్‌లను నియమించామని తెలిపారు. 6 రూట్లు ఏర్పాటు చేసి 6 మందిని లైయిజన్ అధికారులను నియమించామని అలాగే 26 మందిని సహాయ లైజన్ అధికారులను ఏర్పాటు చేశామన్నారు. గ్రూప్‌వన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల నుండి మొదటిసారిగా బయోమెట్రిక్ తీసుకోవడం జరుగుతుందని, 60 మంది అభ్యర్థులకు ఒకటి చొప్పున బయోమెట్రిక్ డివైస్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బయోమెట్రిక్ క్యాప్చర్ కానట్లయితే వారి వేలిముద్ర పేపర్‌పై తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి రాగానే అభ్యర్థులకు కనపడే విధంగా హాల్ టికెట్ నెంబర్ వారిగా కేటాయించిన రూమ్ నెంబర్లకు సంబంధించి డిస్ప్లేబోర్డును పెట్టాలన్నారు. ఎక్కడేక్కడ సెంటర్లు ఉన్నవన్న

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శరత్, పాల్గొన్న అదనపు కలెక్టర్లు

వివరాలు అభ్యర్థులకు తెలిసేలా ప్రధాన కూడళ్ల వద్ద చార్టులను ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. అందరి సమన్వయంతో జిల్లలో గ్రూప్‌వన్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, డిఆర్ఓ రాధికారమణి, డిఈఓ, డిఆర్‌డిఓ, జెడ్పిసిఈఓ, ఎస్సీ ట్రాన్స్కో, డిఎంఅండ్‌హెచ్‌వో, మహిళా శిశు సంక్షేమ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, చీఫ్ సూపర్డెంట్లు, లైజనింగ్, సహాయ లైజనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఫరీదుద్దీన్‌కు నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి గీతారెడ్డి

మాజీ మంత్రికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి

సంగారెడ్డి, అక్టోబరు 14, ప్రభాతవార్త: మాజీ మంత్రి, టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ మహ్మద్ ఫరీదుద్దీన్‌కు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి డాక్టర్ జెట్టి గీతారెడ్డి శుక్రవారం నివాళులు అర్పించారు. శుక్రవారం మహ్మద్ ఫరీదుద్దీన్ జయంతి కావడంతో పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఫరీదుద్దీన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుకలు పండ్లు పంపిణి చేసి రక్తదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, మురళీక్రిష్ణగౌడ్, ముత్యాల చందు, మాజీ జడ్పీటిసి సభ్యురాలు మాణిక్యమ్మ, మాజీ కౌన్సిలర్లు మోతిరామ్, రాములు నేత, జాంగీర్, అబ్దుల్లా, టిఆర్ఎస్ నాయకులు యండి యాకూబ్, ఎండి బాసిత్, తులసీ దాస్ గుప్తా, బీజీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ సమాజ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన వారికి శాలువాలతో ఘనంగా సన్మానిస్తున్న దృశ్యం

సదాశివపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ్ నూతన కార్యవర్గాన్ని 2022-2024 శుక్రవారం పట్టణంలోని బసవేశ్వరాలయంలో ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా శివచంద్రకుమార్‌పాటిల్, కోశాధికారిగా చంద్రకాంత్‌పాటిల్, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మద్దా శశికళ నాగనాథ్, ప్రధాన కార్యదర్శిగా శారదా, గౌరవ అధ్యక్షురాలుగా మంజుల కౌశాస్, యువజన విభాగం అధ్యక్షులుగా మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా రవికుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రసాద్ మధుశేఖర్ మాట్లాడుతూ జిల్లాలలోని పెద్దల అందరి సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని, అందరు బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవాలని అన్నారు. అంతకు ముందు ఎన్నికైన వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు అడివప్ప, చంద్ర ఈశ్వర్, సదాశివపేట పట్టణ అధ్యక్షులు మద్దా నాగనాథ్, ప్రధాన కార్యదర్శి గందగ రాజు, తాలుకా అధ్యక్షులు ఇప్పెపల్లి నర్సిములు, చౌకమఠం సమాజ సభ్యులు, పులిగండ్ల నాగనాథ్, వీరన్నపాటిల్, రామకృష్ణ, సమాజం పెద్దలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి నర్సిములు చేయూత

గొల్ల కుర్మలకు 50వేల నగదును అందజేస్తున్న దృశ్యం

సదాశివపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త: మండలంలోని తంగడపల్లి గ్రామ గొల్ల కుర్మయాదవుల అధ్వర్యంలో నిర్మించబడుతు న్న శ్రీ మల్లికార్జునస్వామి ఆలయ నిర్మాణానికి సూర్యోదయ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఇప్పపల్లి నర్సిములు శుక్రవారం తన వంతు సహాయంగా 50వేల రూపాయల ను గొల్ల కుర్మలకు అందజేశారు. ఈ సందర్భంగా నర్సిములు గొల్ల కుర్మలు కృతజ్ఞత లు తెలియజేశారు.

బిజెపి మండల అధ్యక్షుడిగా పోగుల రాజు

నియామకపత్రం అందుకుంటున్న పోగుల రాజు

చిన్నశంకరంపేట, అక్టోబర్ 14,ప్రభాతవార్త: బిజెపి మండల అధ్యక్షుడి గా పోగుల రాజు ఎన్నికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బానప్పగారి సుధా కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీ కోర్ కమిటీ సభ్యులు రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.అనంతరం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రాజు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తాన న్నారు. ఈ అవకాశం ఇచ్చిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు అతడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు దత్తు ప్రకాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, మాజీ మండల అధ్యక్షుడు మంగళి యాదగరి, చిన్నశంకరంపేట మండల ప్రధాన కార్యదర్శిలు నరెందర్‌రెడ్డి, దశరథం తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే విజయం

చిన్నశంకరంపేట,అక్టోబర్ 14, ప్రభాతవార్త: నిరవధిక సమ్మెకు సహక రించిన తహసీల్దార్‌కు వీఆర్ఏలసంఘం మండల అధ్యక్షుడు గడ్డం మైపాల్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో వీఆర్ఏలతో కలిసి తహసీల్దార్‌కు శాలువా కప్పి సత్కరించారు. వీఆర్ఏలు నిరవధిక సమ్మె చేపట్టి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చుకుందని, ఇది అందరి విజయమని మైపాల్ అన్నారు. కార్యక్రమంలో దేవరాజ్, జీవన్, రాజయ్య పాల్గొన్నారు.

ధమ్మచక్ర పరివర్తన్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా ధమ్మచక్ర పరివర్తన్ దివస్

సంగారెడ్డి, అక్టోబర్ 14, ప్రభాతవార్త సంగారెడ్డిలోని అంబేద్కర్ భవన్‌లో గురువారం నాడు బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ తెలంగాణ సంగారెడ్డి ఆధ్వర్యంలో 66వ ధమ్మచక్ర పరివర్తన్ దివస్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దీక్షను తీసుకున్న సందర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అందరూ బుద్ధవందనం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ చూపినటువంటి మార్గంలో నడవాలని, బౌద్ధాన్ని బాబా సాహేబ్ అంబేద్కర్ స్వీకరించినట్లు మన మందరం కూడా స్వీకరించి బుద్ధుడు, బాబా సాహెబ్ అంబేద్కర్ వలే జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్,బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ తెలంగాణ సంగారెడ్డి సభ్యులు నాగన్న, రాములు, లక్ష్మయ్య, మాణేయ్య, పోచయ్య, మారుతి, శ్రీనివాస్, బి అశోక్, మల్లేశం, బక్కన్న, నర్సింములు, దుర్గాప్రసాద్, సురేష్, శ్రీధర్, బస్వరాజ్, మాల రవికుమార్, బి శ్రీకాంత్, సురేష్, చెట్టయ్య, ప్రవీణ్ సంచుల, భాను తదితరులు పాల్గొన్నారు.

గృహ కార్మిక హక్కులపై అవగాహన కార్యక్రమం

మాట్లాడుతున్న మేడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి

సంగారెడ్డి , అక్టోబర్ 14, ప్రభాతవార్త: మేడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెడ్వాన్ కార్యాలయంలో మానఫోర్ట్ ఇనిస్టిట్యూట్ వారి సహకారంతో సం గారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఇండ్లల్లో పనిచేస్తున్న గృహ కార్మిక సంఘాల అధ్యక్షకార్యదర్శులకు నాయకత్వ లక్షణాలు, గృహ కార్మిక హక్కులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జిల్లా రిసోర్స్పర్సన్‌గా జిల్లా పరిషత్ శిక్షణా మేనేజర్ బాగయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఓపిక, సహనం ఉండి తమ తోటి వారి సమస్యలను తమ సమస్యలుగా భావించి స్పందించే గుణం కలిగి ఉండాలని అన్నారు. మేడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గృహ కార్మికులంతా మీ హక్కులను కాపాడుకునేందుకు మీరందరూ మీ తోటి వారితో కలసి కట్టుగా పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 60 మంది గృహ కార్మిక సంఘాల అధ్యక్షకార్యదర్శులు పాల్గొనడం జరిగింది. కో-ఆర్డినేటర్ స్వప్న, చైల్డ్‌లైన్ నవీన్ కుమార్, రాణి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ దశ విద్యార్థులకు ఎంతో కీలకం

మెదక్ జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ

మాట్లాడుతున్న సత్యనారాయణ

రామాయంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త: విద్యార్థులకు ఇంటర్మీడి యట్ దశ ఎంతో కీలకమని మెదక్ జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారా యణ చెప్పారు. శుక్రవారం రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. రెండు సంవత్సరాలు ఇంటర్మీడియట్ కష్టపడి చదివితే భవిష్యత్తులో ఎంతో సుఖపడవచ్చన్నారు. కళాశాలలో ప్రతినెలా వీక్లీ, నెల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం సిఐ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అతిథులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజేశ్, ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, స్నేహా విద్యాసంస్థల వ్యవస్థాపకులు వలిశెట్టి సత్యనారాయణ, ఎస్ఎస్ఎస్ ప్రాగ్రాం అధికారి బాల ప్రకాశ్, వైస్ ప్రిన్సిపాల్ మల్లేశం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు గిట్టుబాటు ధర పొందేలా అవగాహన కల్పించాలి

అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 14, ప్రభాతవార్త: శుక్రవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ వీరారెడ్డి చాంబోర్ల ప్రభుత్వ వానాకాలం (2022-23) సంవత్సరానికి సంబంధించిన పంటలకు నిర్ణయించిన కనీస మద్దుతు ధరలకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. వరి 'ఏ' గ్రేడ్ రకం క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ. 2060 సాధారణ రకం, రూ. 2040 నిర్ణయించిందన్నారు. పొడవు పింజ పత్తిరకంనకు రూ. 6,380, పింజ రకం రూ. 6080 చొప్పున కనీస మద్దుతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. మొక్కజొన్న, కందులు, పెసలు, వేరుశనగా, మినుములు, పొద్దు తిరుగుడు, సోయాబీన్, నువ్వులు, జొన్నలు, సజ్జలు, రాగులు తదితర పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధర నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి మొహమ్మద్ రియాద్, డిసిఓ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు, మార్క్‌ఫెడ్ అధికారిని శ్రీదేవి, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయ్, డిఎస్ఓ వనజాత తదితర అధికారులు పాల్గొన్నారు.



పార్కు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

ఆధునీక డిజైన్‌తో థీమ్ పార్కు నిర్మాణం

కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్

రామచంద్రాపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త: త్వరలో ప్రారంభోత్సవానికి ముస్తాబు అవుతున్న శ్రీ సాయి నగర్ కాలనీ థీమ్ పార్కును శుక్రవారం రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ డీఈ పీర్‌సింగ్, ఏఈ ప్రభు, హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, కాలనీ కార్యవర్గ సభ్యులతో కలిసి చివరిదశలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం 3 కోట్లతో పార్క్ నిర్మించినందుకు కార్పొరేటక్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో ఎక్కడలేని విధంగా ఆధునీకరణ డిజైన్‌తో పార్కును నిర్మిస్తునట్లు తెలిపారు. త్వరలోనే పెద్ద ఎత్తున పార్కు ప్రారంభోత్సవం జరగనున్నదన్నారు. రామచంద్రాపురం డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాజ్‌కుమార్, ప్రకాష్, శంకర్, వీర్‌శెట్టి, నాగరాజు, నాగేశ్వర్‌రావు, రామారావు, సత్యనారాయణ, మహిళలు పాల్గొన్నారు.

తవ్వి వదిలేసిన మట్టి

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

రోడ్డుపై మట్టిని తవ్వి నిర్లక్షంగా వదిలేసిన దృశ్యం

కంగ్టి, అక్టోబర్ 14, ప్రభాతవార్త: కంగ్టి నుండి నారాయణఖేడ్‌కు వెళ్ళే ప్రధాన రహదారిగుండా జీయో నెట్‌వర్క్ కేబుల్స్‌ను అమర్చుటకు రోడ్లమీద విచ్చలవిడిగా తవ్వి, మట్టిని పూడ్చకుండా రోడ్డుపై అలాగే వదిలేశారు. గత రెండు నెలల నుండి తవ్వినటువంటి మట్టిని గుంతలలో నింపకా రాత్రి వేళలో తిరిగే వాహనాలకు ఇబ్బందికరంగా మారుతున్నాయని వాహనదారులు, ప్రజలు వాపోతున్నారు. గత రెండు నెలల కింద తవ్వినటువంటి మట్టిపై ద్విచక్ర వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పూడ్చినటువంటి మట్టిపై రాత్రి సమయంలో ద్విచక్రవాహనదారులకు ఎదురుగా వస్తున్న వాహనదారుల ఫోకస్ లైట్లతో మట్టికనిపించక ప్రమాధాలు సంభవించాయని, కావున సంబంధిత అధికారులు వెంటనే రోడ్డుపై ఉన్న మట్టిని వెంటనే తొలగించాలని ప్రయాణీకులు, ప్రజలు ఆవేధనవ్యక్తం చేశారు.

సంగారెడ్డిలో రేషన్ బియ్యం పట్టివేత

రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేస్తుకున్న పోలీసులు

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 14, ప్రభాతవార్త: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం సంచులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ బి రమేష్ కథనం ప్రకారం... ఉదయం 8 గంటల ప్రాంతంలో విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు డిప్యూటీ తహసీల్దార్ శ్రీ